- 17వేల కరోనా మరణాలకు హెచ్‌సీక్యూ కారణం!
- ఉత్తమ బియ్యంగా బాస్మతి రైస్‌కు ప్రపంచ కిరీటం
- హమాస్, ఇజ్రాయెల్ యుద్ధానికి వంద రోజులు
- తైవాన్ ఎన్నికల్లో చైనా వ్యతిరేక పార్టీ గెలుపు
- బియ్యం ఎగుమతులపై నిషేధం ఎత్తివేయం: కేంద్రం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

భోగి పండుగ శుభాకాంక్షలు

దరిగాం అడవుల్లో ఆడ పులి సేఫ్

ఫలించిన అటవీశాఖ అధికారుల అన్వేషణ

పశువును వేటాడుతూ కెమెరాకు చిక్కిన ఆడపులి

›II

ఆదివారం SUNDAY 14.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 200 ‖ వెల (Price) రూ.8.00 | భోగి

ఆదివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: తదియ ఉదయం 8-00 వరకు, తదుపరి చవితి తెల్లవారుజామున 5-00 వరకు. నక్షత్రం: ధనిష్ఠ ఉదయం 10-22 వరకు, తదుపరి శతభిషం. వర్జ్యం: సాయంత్రం 4-54 నుంచి సాయంత్రం 6-21 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-35 నుంచి సాయంత్రం 5-59 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-30 నుంచి సాయంత్రం 5-14 వరకు. అమృతకాలం: రాత్రి 1-35 నుంచి రాత్రి 3-02 వరకు. ధనుర్మాసం సమాప్తం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

భోగి వేళ రైతన్నకు బ్యాడ్ న్యూస్...

క్రాప్ హాలిడే!

మార్పు

పచ్చని తెలంగాణలో పంట బంద్!

	యాసంగి సీజన్	కేసీఆర్ సర్కార్‌లో	కాంగ్రెస్ సర్కార్‌లో	
	ఆయకట్టు (ఎకరాలు)	నిరుడు నీళ్లిచ్చింది (ఎకరాలు)	ఈ ఏడాది ప్రతిపాదన (ఎకరాలు)	ఆయకట్టు కోత
ఎస్సారెస్పీ స్టేజ్-1	9,68,640	9,60,000	8,28,297	1,31,703
ఎస్సారెస్పీ స్టేజ్-2	3,71,691	3,71,096	2,00,000	1,71,691

★ ఈ యాసంగి సీజన్‌లో నిరుటితో పోలిస్తే 3 లక్షల ఎకరాల్లో ఆయకట్టు కోత

★ ప్రతిపాదించిన ఆయకట్టుకూ నీరు అందించలేమని క్రాప్ హాలిడే ప్రకటన

ధాన్య సిరిని చూసి మురిసిపోతూ.. అన్నదాత తన కుటుంబంతో ఆనందంగా గడిపే సంక్రాంతి రోజునే కాంగ్రెస్ సర్కారు ఈసారి పంటకు నీరివ్వలేమని చేతులెత్తేసింది. పండుగపూట అన్నదాత ఆనందాన్ని దూరం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ సర్కారు ఒక్క ఎకరాకూ సాగునీరివ్వలేదని అడ్డగోలుగా ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ ప్రాజెక్టు లేక కకావికలమవుతున్నది. బరాజ్‌లు ఖాళీ అవడం, వినియోగానికి అందుబాటులో లేకపోవడంతో స్థిరీకరణ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరివ్వలేక పోతున్నామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తేల్చేశారు. ఇప్పటికే కృష్ణాబేసిన్‌లో నీటి కొరత కారణంగా మొత్తంగా క్రాప్ హాలిడే ప్రకటించగా, ఇప్పుడు గోదావరి బేసిన్‌లోనూ సాగు నీరందడం అనుమానంగా మారడంతో అన్నదాత ఆగమవుతున్నాడు.

పంటకు నీరివ్వలేమని చేతులెత్తేసిన ప్రభుత్వం

గోదావరిలో గత ఏడాదికంటే అధిక నీటి నిల్వలు.. అయినా పంటలకు నీరిచ్చేందుకు వెనకడుగు

28.98 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రతిపాదన.. ఇప్పుడు అది కూడా కష్టమంటున్న అధికారులు

నీటి కొరతతో నాగార్జునసాగర్ ఆయకట్టు నిల్..

కాళేశ్వరంతో 2019 నుంచి పుష్కలంగా నీళ్లు

ఇప్పుడు బరాజ్‌ల రిపేర్‌తో సర్కారు తల్లడంమల్లడం

హైదరాబాద్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరాకూ సాగునీరివ్వలేదని అడ్డగోలుగా ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు సత్యం బోధపడుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు లేక కాంగ్రెస్ ప్రభుత్వం కకావికలమవుతున్నది. ఇప్పటికే ప్రతిపాదించిన ఆయకట్టుకు సైతం నీరిచ్చేందుకు వెనకాముందు ఊగిసలాడుతున్నది. బరాజ్‌లు ఖాళీ అవడం, వినియోగానికి అందుబాటులో లేకపోవడంతో స్థిరీకరణ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరివ్వలేక పోతున్నామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ›5వ పేజీలో

ఎవుసానికి నీళ్లివ్వలేం

బరాజ్‌లలో నీళ్లు లేకనే.. రైతులు అర్థంచేసుకోవాలి

ఏడాది చివరి నాటికి 5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

కర్ణాటక నుంచి 10 టీఎంసీల కృష్ణా నీటిని కోరుతున్నాం ›5

సీనియర్ అధికారులతో నీటిపారుదల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుదిబండగా మారింది. ఈ ప్రాజెక్టు ఓ తెల్ల ఏనుగు..ఎంత ఖర్చుపెట్టినా దానికి సరిపోవడం లేదు. కాళేశ్వరం ద్వారా 16 లక్షల ఎకరాలకు నీళ్లిస్తానని కేసీఆర్ సర్కారు ఏ ఏడాదిలోనూ 75వేల ఎకరాలకు మించి ఇవ్వలేదు. దీని కోసం ఏటా 25వేల కోట్ల ఖర్చు వస్తున్నది.

-రేవంత్‌రెడ్డి (జూలై 3,2023)

ఎనిమిదేండ్ల ఆదాయం, అప్పులు మొత్తం కాళేశ్వరానికి ధారపోశారు. కాళేశ్వరంతో రాష్ట్రంలో 18 లక్షల ఎకరాలు సాగవుతుందని కేసీఆర్ సర్కారు చెప్పింది. కానీ ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదు. కాళేశ్వరం మోటర్లు నీటమునిగి నిరుపయోగంగా మారాయి. బాహుబలి మోటర్లు మునిగిపోయాయి. రీడిజైనింగ్ పేరుతో ప్రజల సొమ్మును కేసీఆర్ వృథా చేశారు. ఈ ప్రాజెక్టుతో ఎలాంటి ఉపయోగం కూడా లేదు.

-మల్లు భట్టి విక్రమార్క (జూలై 30, 2022)

కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు నామమాత్రంగానే సాగునీరు లభిస్తున్నది. ఇదొక ఫెయిల్యూర్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుతో ఎలాంటి ప్రయోజనం కూడా లేదు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ మార్చడం వెనుక రాజకీయ, ఇతర కోణాలున్నాయి.

-ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- నేడు భోగి

3 రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజు భోగభాగ్యాల భోగితో నేడు ప్రతి తెలుగు లోగిలి మురిసిపోతున్నది. రైతన్నల ఇంట్లో పసిడి పంటలు.. పల్లెపల్లెనా రంగవల్లులు.. ఇంటింటా భోగి మంటలతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియనున్నది.

అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలి

సకల జనహితానికి, ప్రగతిపథానికి సర్కారు కట్టుబడి ఉన్నది ›5

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజలకు పండుగ శుభాకాంక్షలు

ప్రజల జీవితాల్లో సంతోషం నిండాలి

సిరిసంపదలతో తులతూగాలి

అందరి ఇంట కలల పంట పండాలి ›2

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆకాంక్ష

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

ఆ ఫార్మాసిటీ వద్దు

హైదరాబాద్-వరంగల్ కారిడార్‌లో రద్దు చేయండి

హైదరాబాద్-విజయవాడ మధ్య కొత్త కారిడార్‌ను ఆమోదించండి

హైదరాబాద్ -నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వండి

ఎన్‌డీసీ, మెగా లెదర్ పార్క్, ఐఐహెచ్‌టీ మంజూరు చేయండి

కేంద్రం నుంచి రావాల్సిన బకాయి నిధులను విడుదల చేయండి

కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

హైదరాబాద్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ప్రతిపాదించిన ఫార్మాసిటీని రద్దు చేసేందుకు అనుమతించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకుంటామని, కొత్త ప్రతిపాదనలు చేసేందుకు అనుమతించాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఢిల్లీలో పీయూష్ గోయల్‌ను ఆయన కార్యాలయంలో కలిసి రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులు, వివిధ సమస్యలపై చర్చించారు. పారిశ్రామిక వికేంద్రీకరణలో భాగంగా, హైదరాబాద్‌లో రద్దీని తగ్గించేందుకు వీలుగా నగరానికి నలువైపులా పది ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తామని రేవంత్‌రెడ్డి ఇటీవల మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా యాచారంలో ›5వ పేజీలో

బకాయి నిధులను విడుదల చేయాలని కేంద్రమంత్రి గోయల్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి



సిద్దిపేటలో ఆటో డ్రైవర్లకు ఆటల పోటీల కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

ఆటోడ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాల్సిందే

వారి సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తుతాం ›2

ఆటో కార్మికులకు న్యాయం జరిగేదాకా పోరాటం

ఒకరికి మంచి చేయబోయి ఇంకొకరి ఉసురు పోసుకోవడం ప్రభుత్వానికి తగదు: హరీశ్